# మూఢాచారాలు -
# భౌతికవాదం

*

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D P R I.
Acc. No

కొడవటిగంటి కుటుంబరావు

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.
11793

11793

398
KUT

ప్రచురణ:
విజ్ఞాన సమితి, బాపట్ల.

Dr. B. R. AMBEDKAR
OPEN UNIVERSITY

398
KUT
N-11793

AUTHOR : [illegible]

TITLE : [illegible]

Dr. B. R. AMBEDKAR
OPEN UNIVERSITY
LIBRARY
HYDERABAD-500 033

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N11793

ంస్థా
రాధ
ంచం
తన
పరి
మని
లేక
లన,
కులు
ాన్ని
కను
ు.
లు,
ప్రయ
ునా
భాగ్య
ు.

ఆశయా

1. ప్రజల ... పింపి,
పెంపొ ... ు.
2. కులత ... చారాలను
ఎదుర ... ుట.
3. ఈనా ... రణమైన,
మా ... మా జ'
నిర్మాణానికి ...

విజ్ఞాన సమితి, బాపట్ల.

# మూఢాచారాలూ - భౌతిక వాదం

దాదాపు నూరేళ్ళ క్రితం మనదేశంలో అన్ని ప్రాంతాలా సంఘ సంస్కరణవాదులు పుట్టుకువచ్చి, మన ఆచార వ్యవహారాలలో పెద్దపెద్ద మార్పులు జరగాలని ప్రచారం చేస్తూ, సంస్కరణోద్యమాలుకూడ సాగించారు. మూఢ విశ్వాసాల జాబితాలు తయారయాయి. సంస్కరణోద్యమాన్ని సనాతనవాదులు ప్రతిఘటించారు; సంస్కర్తలను ఆంగ్లమానసపుత్రులన్నారు; సనాతనధర్మాలు మంటగలిసిపోతున్నాయని ఆక్రోశించారు.

నిజానికి జరిగినదేమిటి? మనసంస్కర్తలు అకస్మాత్తుగా పాశ్చాత్య ఆచారాలతో వ్యామోహితులై పోలేదు. వారిలో జాతీయత ఉన్నట్టుండి ఇగిరిపోలేదు. వారు పాశ్చాత్యుల దృష్టినుంచి మరింత భౌతికవాదదృష్టి అలవరచుకున్నారు. భౌతికదృష్టితో పరిష్కరించటానికి అవకాశము ఉన్నచోట్లకూడ దాన్ని అవలంబించకపోవటాన్ని మూఢత్వముక్రింద జమకట్టడం స్వాభావికమేకదా! "మీరు కఱ్ఱనాగళ్ళను ఉపయోగించి ఎక్కువపంట పండించలేరు. ఇనుపనాగళ్ళను వాడండి", అని ఆటవికులకు చెబుతాం. "మేం అనాదిగావాడుతున్న కఱ్ఱ నాగళ్ళను వదులుకుంటే మా సంస్కృతి దెబ్బతింటుంది, మా జీవితం దుఃఖభాజనం అవుతుంది" అని వాళ్ళన్నప్పుడు మనం వాళ్ళకు పరాయివాళ్ళమైతే వారి అజ్ఞానాన్ని చూసి జాలి పడతాం. మనం వాళ్ళలో వాళ్ళమేఅయితే వాళ్ళమూఢత్వం చూసి సిగ్గుపడతాం. చిరాకుపడతాం.

సంస్కర్తలు మనలోవాళ్ళేగనక మన ఆచారాలలో మూఢత్వం - అంటే భౌతికదృష్టిలోపం - చూసి సిగ్గుపడ్డారు, చిరాకుపడ్డారు. మన ఆచారాలకు ఒకనాడు సమర్థనఉండి ఉండవచ్చు. కాని మానవ విజ్ఞానం పెరుగుతున్న కొద్ది దానికి అనుగుణంగా ఆచారాలలో హేతుబద్ధమైన మార్పులు రావాలి. కొన్ని రోగాలకు మందులు లేని పరిస్థితిలో వాటిని నయంచేసుకొనటానికి మంత్రాలు వేయించుకుంటేతప్పు పట్టటానికి లేదు. కాని ఆ రోగాలకు సరైన చికిత్సలు కనిపెట్టిన అనంతరంకూడా సదాచారం నెపంతో మంత్రాలను వేయించుకొనే వాళ్ళను మూఢులు అంటాం. వాళ్ళు మూఢులే. ఏది మూఢ్యం అన్నది లభ్యంగాఉండే భౌతిక విజ్ఞానాన్నిబట్టి ఉంటుంది. అందరికి అందుబాటులో ఉండే జ్ఞానాన్నికూడ ఉపయోగించుకోలేనిజాతి అజ్ఞానాంధకారంలో ఉన్నదని అందరం ఒప్పుకుంటాం. ఆటవికజాతులు అజ్ఞానంలో ఉన్నట్టు అందరమూ ఒప్పుకుంటాం. కాని కొన్నిజాతులతో పోలిస్తే మనం అజ్ఞానంలో ఉన్నామన్నది ఒప్పుకోవటం మనస్కరించదు.

"మరింత" భౌతికదృష్టి అలవరుచుకున్నవారు సంస్కర్తలు అవుతారని ఇందాక అన్నాను. అసలు భౌతిక దృష్టిలేని మనుషులు ఎవరూ, ఎక్కడా ఉండరు. వేదకాలపు ఆర్యులు మొదలుకొని ఈనాటి సనాతనులదాకా అందరికి కావలసినది సుఖప్రాప్తే. "హత్వావా! ప్రాప్స్యసే స్వర్గం, జిత్వావా భోక్ష్యసే మహీం" అని కృష్ణుడు అర్జునుడికి జయాపజయాలు రెండిటిలోనూ సుఖాన్నేచూపాడు ! మూఢాచారాలను పట్టుకొని వేళ్ళాడుతూ వాటిని విడిచిపెట్టటానికి అంగీకరించనివాళ్ళు ఆ ఆచారలలోనే ఎక్కువసుఖం ఉంటుందనుకొనే

 -AOU-A105B127

వాళ్ళే, వాటిని సంస్కర్తలు చెప్పినట్టు మార్చుకుంటే దుఃఖపడిపోతామనే వారిభయం.

అందుచేతనే భౌతికదృష్టి విస్తరించనిదే సంస్కరణలు కూడా అమలు జరుగవు. ఎంతమంది సంస్కర్తలు ఎన్ని త్యాగాలు చేసి, ఎంతగా తమ జీవితాలు ధారపోసి సంఘ సంస్కరణోద్యమాలు నడిపినా మూఢాచారాలు అలాగే ఉంటున్నాయి; కొన్ని సందర్భాలలో ముదిరిపోతున్నాయి కూడాను.

ఈనాడు మనజాతిలో భౌతికదృష్టి ఒక్క విషయంలోనే బలపడింది. ఇవాళ ఉన్నత లోకాలలోలభించే రంభా సంభోగాది సుఖాలకోసంగాని అనిర్వచనీయమైన మోక్షసుఖం కోసంగాని పాకులాడేవాడు కానరాడు. దేవుళ్ళకు లంచాలు పెట్టినా, అధికారులకు లంచాలు పెట్టినా, దేవుడుసొమ్ము తిన్నా, మనిషిసొమ్ము తిన్నా ఇహలోకరంభలతో క్రీడించటానికీ, విదేశీసారా తాగటానికి మాత్రమే.

ఈ రకం భౌతికవాదంలో ఉండే దుర్మార్గం ఏమిటంటే ఇది వ్యక్తులకుమాత్రమే వర్తిస్తుంది. అందుచేత సమిష్టికి ఏవిధంగానూ ఉపయోగించదు. పైపెచ్చు, ఈ భౌతికవాదం మూఢాచార విశ్వాసాలను మరింత బలపరుస్తుంది. అందుచేత దారిద్ర్యమూ, నిరక్షరలూ, ఆకలీ, నిరుద్యోగమూ మొదలైన సమిష్టి సమస్యల పరిష్కారానికి ఈ భౌతికవాదం ఉపకరించక పోగా అంతరాయంగాకూడా తయారవుతుంది. ఆఖరుకు కార్మికులు తమ వేతనాలను పెంచుకునేందుకు సాగించే సమ్మెలు మొదలైనవికూడా సంఘాభ్యున్నతికి చాలవనీ, వారి సామాజిక (రాజకీయ) దృష్టి మరింత విస్తరించితేగాని ప్రగతి సాధ్యంకాదనీ గుర్తించబడుతున్నది.

సామాజిక, భౌతిక దృక్పథం లేకపోవటమే వెనుకబాటుతనం అనటానికి సందేహంలేదు. మనం మనకన్న వెనుకబడినజాతులను పరిశీలించినట్లయితే తాత్వికంగా వారిలో మనకు కనిపించేలోపం భౌతిక హేతువాదం వారిజీవితాలలో అమలుకాకుండా ఉండటం. నేను ఇంతకుముందు చెప్పినట్లు, ఇదేలోపం మనలో ఇతరులకు – మనకన్న ముందుకువెళ్ళిన వారికి – కనిపించవచ్చు.

జాతిమొత్తంమీద హేతువాద – భౌతికవాద దృష్టి లోపించటమనేది ఎలాజరుగుతుంది ? ఆకలితో బాధపడుతున్న వాడు ఎదురుగాఉన్న ఆహారాన్ని తినకుండ బాధపడటం అసహజంకాదా ?

కొన్ని పరిస్థితులలోకాదు. వాస్తవ జీవితంలోనే అగ్రవర్ణుణ్ణి అనుకునే బ్రాహ్మడు తాను అస్పృశ్యుడు తిండి పెడతానంటే తినడు; శోషవచ్చి చావటానికైన ఒప్పుకుంటాడు. ఇలాంటి ఉదాహరణలు ఇంకాచాలాచూపవచ్చు. శాఖలో, కులాలో వేరయ్యాయనీ, జాతకాలు కలవలేదనీ నిక్షేపంలాంటి సంబంధాలను వదులుకునే పిల్లల తల్లిదండ్రులు చాల మంది మనకు కన్పిస్తారు.

దీన్నిబట్టి ఏంతేలుతుంది? భౌతికవాదదృష్టి పనిచెయ్యక పోవటం వెనుక బలవత్తరమైన కారణాలున్నాయి. ఒట్టి బోధనలతో ఆదృష్టి మారేదికాదు.

ఏమిటా కారణాలు? అజ్ఞానం తాలూకు వేళ్ళు గతంలోలోతుగా కూరుకుపోయి ఉంటాయి. వ్యక్తులకు జ్ఞానం కలిగించవచ్చు. సామూహికంగా జ్ఞానోదయం

కలిగించటం అమిత దుర్లభం. సంస్కార భావాలు కలిగి సంస్కరణ వివాహాలకు ఎంతగానో తోడ్పడిన ఒక పెద్దమనిషి మందీ, మార్బలం పత్రికీ తట్టుకోలేక తనకుమార్తెకు రజస్వలకాకుండానే పెళ్ళిఏర్పాటుచేసి అమితంగా రోతపడ్డాడు.

కాని మనమూఢత్వానికి గతంలో వేళ్ళు తన్ని ఉండటం ఒక్కటే కారణం కాదు. ఎండిపోయినచెట్టు కొంత కాలం వేళ్ళపట్టుమీద నిలబడిఉన్నప్పటికి ఏగాలివానకో పడిపోక తప్పదు. కాని దాన్ని నిలబెట్టి ఉంచటానికి ఎవరో పోటీలు పెట్టి, అది సజీవంగా ఉన్నట్టు భ్రమ కలిగించటానికి కృత్రిమముగా రంగులుపూసి, కాగితం ఆకులుకట్టి భ్రమలు కలిగించారనుకోండి.

అలాచేస్తున్నవాళ్ళు సమాజంలో ఉన్నారు. వారిది స్వార్థ- భౌతిక వాద దృష్టి. అదికొనసాగాలంటే అధిక సంఖ్యాకులను భౌతిక- హేతువాదదృష్టికి దూరంగా ఉంచటం అవసరం. భాగస్తుణ్ని మోసంచేయాలంటే తప్పుడు లెక్కలు చూపక తప్పదు.

మతాచారాలకు, మూఢవిశ్వాసాలకు రెండో ఆధారం సామాజికదోపిడి. ఇది మనకు వేదకాలంనుంచీ వస్తున్నది. పెద్దలు చెప్పే ఉదాహరణ అశ్వమేధం. ఇది వేదకాలంలో చాలాసులభమైన యాగం. రాను రాను ఇది చాలా క్లిష్టంకావటమేగాక రాజ్యాలు గెలుచుకొనేసాధనమైంది. చాలా కాలంక్రితం రాయుడుశాస్త్రిలుగారు చెప్పారు: కర్మకాండలో బ్రాహ్మణులు తమవర్గస్వార్థంకోసం అసందర్భంగా దక్షిణలు, దానాలు చేర్చుతూ వచ్చారట.

సంఘ వ్యవస్థ కొన్నివర్గాలకు అనుకూలంగా ఉన్నపుడు ఆవ్యవస్థలోని భౌతికదృష్టిలో అభివృద్ధి తమకు నష్టం కలిగించే పక్షంలో దాన్ని ఆవర్గాలు ప్రతిఘటించి అసత్య ప్రచారాలు చేయటం ఆశ్చర్యంకాదు. ఆప్రచారాన్ని దోపిడీకి గురిఅయ్యే వాళ్ళు ఆమోదించటం ఆశ్చర్యం. అస్పృశ్యుడు తాను అస్పృశ్యుణ్ణని నమ్మటం భయంకరం. కూటికి లేనివాడు పెట్టుబడిదారీ పోరాదని వాదించటం భయంకరం. ఖైది సంకెళ్ళను కళ్ళకు అద్దుకొనటం భయంకరం.

కాని ఇలాంటి భయంకర పరిస్థితిని కాపాడ్డానికి పీడక వర్గాలు తమయావచ్ఛక్తిని వినియోగిస్తాయి. వారి ప్రయత్నాలకు విఘ్నాలు కలిగించేవాళ్ళను నాశనంచేయటానికి ప్రయత్నిస్తాయి. అన్నిమూఢ్యాలలోకీ మతమూఢ్యం బలవత్తర మైనది. ఎందుకంటే మత సత్యాలకు ఋజువులేదు, అవసరం లేదుకూడ. అందుచేతనే మతమూఢులు అత్యధిక విద్యావంతులలోనూ, శాస్త్రవేత్తలలోనూకూడా మనకు కనిపిస్తారు. వయోవృద్ధులలోనూ, చదువుకోనివారిలోను, ఇల్లుదాటి బయటికిరాని స్త్రీలలోను మత మూఢ్యం ఉండటం సహజం.

మూఢాచారాలుకూడా ఉన్నాయికాని అవి మూఢ విశ్వాసాలంత బలమైనవికావు. కాలం మీద చూస్తే విశ్వాసాలకన్న ఆచారాలలోనే ఎక్కువమార్పు వస్తున్నది. ఎంత ఆచారమైనా పరిస్థితుల ప్రాబల్యానికి లొంగక తప్పదు. ఆపద్ధర్మం అనేది ఒకటి ఆమోదించి ఆచారాలను ఉల్లంఘించటానికి సావకాశం కల్పించారు.

మూఢ విశ్వాసాలనుంచి బయటపడని జాతికి భౌతిక దృష్టిలేదని వేరేచెప్పనవసరంలేదు. భౌతికదృష్టిలోపించినజాతి వెనుకబడి ఉండక తప్పదు.

మశూచి, కలరా, ప్లేగులాంటి వ్యాధులువస్తే పూర్వం గ్రామదేవతలకు కొలుపులుచేసేవారు. గొర్రెలనూ, మేకలనూ, కోళ్ళనూ బలిపుచ్చుకుని గ్రామదేవతలు ప్రజలను ఈ వ్యాధులనుంచి కాపాడుతాయన్నది ఆనాడుకూడ వివేకవంతుల దృష్టిలో మూఢవిశ్వాసమే. కాని అలాంటి కొలుపులవల్ల ఆనాటి సమాజానికి పెద్దనష్టం జరుగలేదు. ఆ వ్యాధులకు సరియైన చికిత్సలు ఉండేవికావు. అమ్మవారికి బలిపెట్టిన జంతువులను మనుషులే తినేవాళ్ళు.

కాని టీకాలు, ఇవాక్యులేషన్లూ, అంటురోగాలను నిగ్రహించే ప్రక్రియలు వచ్చాక అమ్మవార్ల కొలుపులకు అర్థంలేకుండా పోయింది. అంతేకాదు. టీకాలు వేయించుకోని కారణంగా మశూచి తెచ్చుకున్నవాళ్ళు సంఘద్రోహులుగా పరిగణించవలసిన పరిస్థితికూడఏర్పడింది.

అమ్మవారి కొలుపులుకన్నకూడా మూఢమైన యజ్ఞాలు వచ్చిపడ్డాయి. ఈ యజ్ఞాలు మూఢమైనవేకాదు, దుర్మార్గమైనవి. యజ్ఞాలు తలపెట్టినవారిని శిక్షించటానికి శాసనం జరుగవచ్చు. ఎందుకో చెబుతాను.

యజ్ఞాలు ఈనాటివికావు. వాటితంతు ఏర్పాటుఅయిన కాలంలోనే భయంకరమైన అనావృష్టి ఏర్పడింది. వరుసగా పదిఏళ్ళపాటు వానలులేకపోతే అనసూయ తన ప్రాతివత్య ప్రభావంతో వానకురిపించినదని వాల్మీకి రామాయణంలో

చెప్పియున్నది. ఇది మంచిజోకుకింద చెప్పుకోవచ్చు. పదేళ్ళు కురువనివాన పదకొండోఏడు కురిసిందంటే అందుకు ఏపరిభావమూ అవసరంలేదు. అనసూయ శక్తులు పదేళ్ళపాటు ఏమైనట్లు? వానాకాలంలో వానలు కురిపించటానికీ, ఎండాకాలంలో ఎండలు కాయించటానికీ యజ్ఞాలెందుకూ?

ఇటీవల అమెరికావాళ్ళు వియత్నాంలో శాస్త్రప్రయోగాలద్వారా వానలు కురిపించారట. వియత్నాంలో తాము సాగించే రాక్షస చర్యలలో అంతర్భాగంగా అమెరికావారు వానలు కురిపించటంకూడా దుర్మార్గమేకాని దానివెనుక మూఢ విశ్వాసాలేమీ లేవు. వానలు కురిపించటానికి యజ్ఞాలుచేయుటమనేది మోసమేగాక మూఢ విశ్వాసంకూడానూ. విశ్వాసాల మాటకువస్తే ఏదో రాగంపాడితే వర్షం కురుస్తుందన్న విశ్వాసంకూడా ఉన్నది. అలాంటి నిరపాయమైన విశ్వాసాలను పరీక్షకుపెట్టి దానికి ఆధారము ఉన్నదీ లేనిదీ తేల్చుకోవచ్చు. ఆటవికులలో వానల పాటలు పాడుతూ వాననృత్యాలు చేసే ఆచారమున్నది. కాని వారు వాటిని వానలు వచ్చేతరుణంలోనే చేస్తారు. వాన రాబోతుంది గనుక పాటలూ, నృత్యాలు మొదలైనవి చెయ్యటమూ వానలు రావటంకోసం పాడి ఆడటమూ ఒకటికాదు. అలాగే వాన కురుస్తున్నపుడు రక్తికట్టే రాగం ఉండనుకోవచ్చు. ఆ రాగంపాడితే వానకురుస్తుందనుకోవటం వేరు. వర్షాలకోసమో, కరువునివారణకోసమో యజ్ఞాలు చేస్తామనటం ఆటవిక దశకన్నా వెనక్కుపోవటమే. ఆ యజ్ఞాల పేరుతో నెయ్యిలాంటి ఆహారాన్ని అగ్గిపాలుచెయ్యటం పరమకిరాతకం, శిక్షించదగిన నేరం.

ప్రభుత్వం ఇలాంటి దారుణాలను సాగిస్తున్నదంటే దానికి వేరేఅర్థంలేదు- ప్రజలలో మౌఢ్యాన్ని బలపరచటం దానికి అభ్యంతరంలేదు. ఈ ప్రభుత్వం సోషలిజమునూ, ప్రజాస్వామ్యాన్ని పదేపదే చెబుతున్నదికదా! ఇలాంటి ప్రభుత్వం ప్రజల మౌఢ్యాన్ని ఎందుకు బలపరుస్తున్నది అని సందేహము కలగవచ్చు. ఈప్రభుత్వంచెప్పే ప్రజాస్వామ్యమూ, సోషలిజమూవట్టి దగాఅనటానికి యజ్ఞాలు, హోమాలుచేసే వారిని జైలులో పెట్టకపోవటమే నిదర్శనం.

బ్రిటీష్‌వారు తమదేశంలో డెమోక్రసీనీ, పెట్టుబడి దారీకి అవసరమైన బూర్జువా సంస్కృతినీ పోషిస్తూకూడా మనదేశంలో కులమత వైషమ్యాలను, ఆటవిక ఆచారాలను పరిరక్షించారు. "మీరు స్వపరిపాలనకు అర్హులుకారు", అని మనకు కితాబుకూడ ఇచ్చారు. బ్రిటీషువారి ఏలుబడిలో రెండువందలఏళ్ళు ఉన్నతరువాతకూడా మనం స్వపరిపాలనకు అర్హులముకాకపోతే అది తమతప్పేఅయి ఉండాలని అయినా వారికి తోచలేదు.

బ్రిటీషువారుపోయినా మన అవస్థలు మారలేదు. బూర్జువా, భౌతిక ధృక్పధాలు మరింత వెనక్కుపోయాయి. బ్రిటీషుకాలములో మతపిచ్చి ఇంత ముదరలేదు. పాలకవర్గీయుల మతపిచ్చి ఇంత బాహాటంగా ప్రజలముందు నగ్నతాండవం చెయ్యలేదు. బాబాల పుట్టలు ఇంతగా బద్దలుకాలేదు.

ప్రజలలో ఇలామూఢవిశ్వాసాలు పెంపొందుతూపోతే, సోషలిజంమాట దేవుడెఱుగు. మనం బూర్జువాడెమోక్రసీని కూడా సాధించలేము. తిన్నగా రాతియుగముకేసి పోతాం. ఇది ఎవరిదో కొద్దిమంది సమస్యకాదు నీది,నాదీ.ప్రతివాడిదీను.

సరియైన భౌతికదృష్టిగల వ్యక్తులు ఎప్పుడూ ఉన్నారు. ఈ దృష్టిజాతికంతకు లభిస్తేనేగాని మహాప్రస్థానం సాగదు.

మన జీవితాన్ని నడిపించే భౌతిక శక్తులేవో, వాటిని అనుకూలంగా ఉపయోగించుకోనేటందుకు అవసరమైన విజ్ఞానమేమిటో అందరూ గ్రహించాలి. అర్థంలేని మత విశ్వాసాలు, కాలదోషంపట్టిన ఆచారాలు వాటిని వ్యాప్తిలో ఉంచే సినిమాలు, సాహిత్యాలు, ఇతరక్షుద్రకళలు, దేవుళ్ళు, బాబాలు, భక్తులు, ప్రచారాలు- ఇలాంటి భూతాలు మన జీవితాలనుబట్టి పీల్చి పిప్పిచేస్తున్నాయి. నాగరిక ప్రపంచములో వీటికి స్థానంలేదు. వీటినుంచి జాతివిముక్తి పొందటమే గొప్ప అభ్యుదయం.

శాస్త్రవిజ్ఞానం ఒకరిసొత్తుకాదుగదా ! దాన్ని అందరూ సంపాదించి, నిత్యజీవితానికి వినియోగించుకోవచ్చుగదా ! ఇదికూడ ఒక సంస్కరణలాంటిదేగదా, అనుకున్నవారికి కనువిప్పు కలుగుతుంది. ఎందుచేతనంటే, నిజమైన భౌతిక దృష్టి సామాజిక విప్లవానికి తిన్నగా దారితీస్తుంది.

ఈ సంగతి మనం ప్రత్యక్షంగా చూస్తున్నదే. సోషలిష్టు సమాజములో యజమానులకన్న కార్మికులకు ఎక్కువ హక్కులుంటాయి. టూరిస్టుమోటార్లకన్న స్కూళ్ళు, ఆస్పత్రులు ఎక్కువగా పరిగణించబడుతాయి, ప్రజలను ఆందోళనపరిచే ప్రతిసమస్యకు ప్రాముఖ్యము ఇవ్వబడుతుంది. మన దేశంలో అలాజరగటంలేదు కార్మికులమీద కాల్పులు, ఊరేగింపులమీద కాల్పులు, అర్జీలబుట్టదాఖలు, జైళ్ళనిండా యువకులైన రాజకీయ ఖైదీలు, గ్రామాలపై పోలీసుల భీభత్సకాండలు, రోజు పత్రిక చూచేవానికి కోట్లసంఖ్యలో

ప్రజల ప్రతిఘటన ఏదో ప్రమాణములో ప్రత్యక్షమౌతున్నది. ఈప్రజలు దేవుడికోసమూ, మోక్షముకోసమూ, తమసనాతన ఆచారములకోసము తిరుగబడటములేదు- తిండి, బట్టలాంటి ప్రాథమిక అవసరాలు తీరక తిరుగబడుచున్నారు. రాజకీయ విప్లవ చైతన్యం భౌతిక దృష్టిగలవారినుంచి దాన్ని తుపాకులతోను, దౌర్జన్యంతోను అణచే ప్రయత్నం పాలకవర్గనుంచి వస్తున్నది.

మంత్రులూ. పోలీసుశాఖా, వ్యాపారులూ, ఆస్పత్రులూ, విద్యాలయాలూ, మత సంస్థలూ - జీవితంలోని అన్నిరంగాలా అవనీతి విలయతాండవం చేస్తున్నది. కుటుంబపోషణ చేయలేనివారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. విప్లవకారులు జైళ్ళలోసైతం హత్యలకు గురియౌతున్నారు. ఆస్పత్రులలో రోగులు అనాధలచావు చస్తున్నారు. బయట రోగులు మందులులేక చస్తున్నారు. తిండిలేక జనం చస్తున్నారు. మందులనుకొని విషంత్రాగి పిల్లలు చస్తున్నారు. జీవితమంతట మృత్యువు వీరవిహారము చేస్తున్నది. ఈనాడు చావు తెచ్చిపెటుతున్న ప్రతి ఒక సమస్యకు భౌతిక పరిష్కారం ఉన్నది. భౌతికదృక్పథంపైన అతితీవ్రమైనదాడి ఈ దేశంలో జరుగుతున్న సంగతి చాలమందికి తెలియనట్టు కనబడుతుంది. ఇది అత్యంత శోచనీయం. ఇది తెలిసికోవాల్సిన సంగతి. దానికి అడ్డంగా ఉండేవి మూఢవిశ్వాసాలే. దారిద్ర్యానికి కారణము పూర్వజన్మ దుష్కృతం అన్న నమ్మకం ఉన్నంతకాలం సంఘములో దోపిడి ఎలా జరుగుతున్నది అర్థంకాదు. జననమరణాలు ఈశ్వరసంకల్పంవల్ల కలుగుతాయనున్నంతకాలమూ ప్రభుత్వం సాగించే మారణహోమం బాధ్యత ఈశ్వరుడిదే అవుతుంది. తిరుపతి దేవుడికి

లంచాలు పెట్టడానికి అభ్యంతరంలేనివాళ్ళు అధికారులకు లంచం పెట్టటానికి సంకోచించరు. జీవితం ఇలా గుంటపూలు పూస్తూ ఇల కరచుకుపోతుంది.

ఇలా జరగకుండా చూడాలన్నా, జీవితాన్ని పై మెట్టు కెక్కించాలన్నా, భౌతిక జ్ఞానంతో పాటు, దాన్ని అమలుచేసే సామాజిక చైతన్యం ప్రజలనుంచి పుట్టుకురావాలి. భౌతిక వృష్టికి సామాజిక విప్లవమే ఏకలక్ష్యం. ఇది గుడ్డినమ్మకంకాదు. ఈదారినే అనేక దేశాలు అంధకారంనుంచి వెలుగులోకి వచ్చాయి. ఆదేశాలలో ప్రజాజీవితపు భౌతిక సమస్యలు పరిష్కారమై జీవితం ముందుకుపోతున్నది. వాటిని గురించి తెలుసుకున్నా మనకు జీవిత సత్యం బోధ పడుతుంది.

—:o:—

BCî

AOUA105B127 BC

కొబ్బరికాయ కొడితేనే దేవుడు తమ కోరికలు తీర్చుతాడు నాగరికులకు. కోళ్ళు కొక్కిరాయలు కొడితేనేకాని కోరికలు తీర్చడు అనాగరికులకు. కనుక వాటితోనే దేవుని తృప్తిపరచి కోరికలు తీర్చుకుంటారు.

అలాగే పాపం క్వీలన్‌లోని ఒకపూజారి దేవుని తృప్తి పరచుటకు ఒకబాలుడినే బలియిచ్చి రక్తము దేవునికి (తన రక్తముకాదుసుమా!) అర్పించి మరీ తనకోరికను తీర్చమన్నాడట. ఇందులో ఏది మూఢనమ్మకమో, ఏదికాదో చదువరులే నిర్ణయించుకోవచ్చును.

---

కాపీలకు: వెల 0-25

విజ్ఞాన సమితి
బాపట్ల

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.

మనము ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

| | |
|---|---|
| పుస్తకం సంఖ్య | AOUA105B127 |
| పుస్తకం పేరు | మూఢాచారాలు భౌతికవాదం |
| తారీఖు | 31 December 2025 |
| ముందు అట్ట | yes |
| వెనుక అట్ట | yes |
| మొత్తం పేజీలు | 17 |
| పెద్ద సైజు పేజీలు | no |
| ఖాళీ పేజీలు | C1 8C1 |
| లేని పేజీలు | no |
| తయారు చేసినది | kethura |
| పేజీలు విడదీసినది | kethura |
| స్కాన్ చేసినది | Teja |
| పరీక్ష చేసినది | anusha |
| పేజీలు సరిచూసినది | |
| బైండింగు చేసినది | |
| ప్యాకింగు చేసినది | |
| పరిస్థితి | good |